# సూర్యుడికి జ్వరం వచ్చిన రోజు

ఆకాశం నీరసపడి మూలిగి జాలిగా మూడ పడింది. సూర్యుని చక్రాలు విరిగిపోయుంటాయి. గుర్రం కాళ్ళు కుళ్ళిపోయుంటాయి. రాత్రి చినుకుల చిటపటలో కాగిలించుకొన్న గడియారపు ముళ్లు విడవడ లేదెందుకు? చెవి చుట్టు కాకులు కతాగావుడు చుట్టేయి.

ఎవరో దున్నేసిన మంచం అది, చాకలి రాయిలా వెర్రిగా చూస్తోంది. తలగడ జల్లెమల్లె పూ వాసనలో రాత్రి నలిగిపోయిన యవ్వనం ఎవరో కోరుకున్న ఆనందము, భయంలో మూసుకున్న ఆమె కళ్లు నిద్రపోని వారి కాంక్ష— నా భావాలు ఆవేశముతో కవిలిపోయాయి. ప్రాతఃకాలపు అలసటలో కాంక్ష సగం కనురెప్పల్ని మూస్తుంటే కళ్ళలోని కరువు ఆమె చిరునవ్వులో మేఘంలా పెరిగిపోయి గాలిని నలిపేద్దామనే బాధలా మారింది—

ప్రాణంలేని ఆశలు కక్కే నా భావాలు!! దాహంతో ఒగురుస్తూన్న కుక్క నాలిక!! నా హృదయానికి శాంతిలేదు. ప్రపంచాన్ని మరిపింపచేసే ఈ భావంలో ఈగలా కొట్టుకోనా? నన్ను మరిపింపచేసే గొంతు విస్కీ చుక్కలు కల వాటుపడనా—అసహాయుల సర్వస్వము, నిర్భాగ్యుల శాంతి, దుఃఖుల సుఖము. కాని... విస్కీ నదిలా పారదు. నాచుట్టు తిరిగే స్నేహితుణ్ణి చంపేసి కారాగార శిక్షలో ముడుచుకుపోనా? కాని కారాగారంలో మనుష్యులు లేరా? వారి జీవితంలో కన్నీటి బొట్టులు లేవూ, నవ్వు వికసించవూ? రక్తపిపాస, కామాతురత లేవూ? ఈ మానవజీవితం, నడిచే ప్రపంచ భావాలు అంటే నాకింత ద్వేషమెందుకు? నేను యీ చుట్టూ తిరిగే మనవుల్లో ఒకణ్ణి గానూ! నాలో [illegible] భావాలు వారివి కాదూ నీలో అశాంతికి, తీరనికోరికకు మొదలేమిటి? మొదల్లేని ఈ ఆశకి చివరి లేదో నా జీవితము యింతేనా.

ఏదో మోటారు సైకిలు గుండెలా కొట్టుకుంటూ వచ్చింది. ఆ హోటలు ముందు నించుంది, ఎంత ఆయాసంతో నిట్టూర్పు విడుస్తుంది. యజమానంటే యింత ప్రేమా! కాదు. అతడు పోసీగాలను డబ్బులకి యింత ఒగురుస్తూంది, కాఫీ డబ్బులకి వ్యక్తిత్వాన్ని పాతిపెట్టే మానవుడు; రెండు మెతుకులకి తన స్వచ్ఛత ఉడకపెట్టే ఆ వీధి భోగంచాన...తన కిష్టంలేని కార్యాన్ని చేస్తూ, మానవ పశుత్వానికి ఆహారమవుతూన్న తన శరీరాన్ని విసుగ్గా, బాగా విలోకిస్తూ, భావోద్రేకాన్ని తొక్కివేసి ప్రపంచస్త్వాన్ని తృప్తిపరుస్తూన్న తన త్యాగానికి తృలో ఆనందిస్తూ, పదిహేట్టి సంవత్సరాల్లో నూరేళ్ళవయస్సుని నిర్మించుకుంటుంది చీవులాగ. మానవుని నీరస బీజాన్ని గుప్పిళ్లో నొక్కేసి వెయ్యమంది నీడల్ని కుప్పలు కుప్పలుగా చేతిలో పేర్చేసుకుంటుంది. ఇంత శక్తి గల్గినా అహంభావంలేని నిరాడంబర జీవి... సినిమాకోసం తనవళ్లూ, తెల్లటి హృదయామలత నలిపెయ్యడానికి అంగీకరించే ఆంగ్లోయిండియను గరల్సు...అబ్బ! మనకు సరిగ్గా తెలియని కొన్ని abstract మాటలకై జీవితసుఖాన్ని త్యజించాలిట. కరకరమాడుతూ గరీబుల్లాగుంటే ప్రపంచము మరిచిపోతుంది. ఈ విషయానికి ప్రపంచము నడిచే మడమలకింద నలిగిపొమ్మంటుంది ఈ సంఘం; నా కాళ్ళని కట్టేసి, నరాల్ని మెలికలువేసే ఈ ప్రపంచము అంటే నాకింత అసహ్యము. నేనూ ఒక అందమయిన ఆడపిల్లనైపోతే ఏం బాగుండును? నాకు 50,000 క్రీస్వర్డు పజిలు వస్తే యింకెంత బాగుండును?

నాకళ్లో కనపడే గని నిజమయిన బంగారమయితే ఇంకెంత బాగుండును?...అబ్బ! ఈ దురాశ. ఈతృష్ణ, ఈపాపం, దీన్ని మరిచిపోలేను. జ్ఞాపకములో హృదయము పిసుక్కుపోతోంది. గగుర్పాటులో నాగుండె వక్షస్థలం మీది కాముంలా నలిగిపోతుంది.

ఆ గట్టుమీదున్న దరిద్రుడు కుష్ఠువాడు ఏం తింటాడు? ఎలా బ్రతుకుతున్నాడు? రెండు మెతుకులు తినబోతే అజీర్ణమై శరీరాన్ని పొడుస్తాయి. అన్నం లేకపోయినా చావడు. ఈతీరని బాధ ఏ పూర్వకర్మో, ఏ మహాపాపం చేశాడో ...నాకు పూర్వజన్మ నమ్మకములేదు. ఈ జన్మలోనే దోమల్లాగ కొట్టుకుంటూన్న వారిని చూస్తే జాలేస్తుంది. అతని అపరాధము ఏ జన్మలోనూ లేదు. ప్రపంచములో పుట్టడంవల్లా కాదు, చావకపోవడము, చాకలేకపోడము, జీవితపు తీపిలో తట్టుకుపోవడము అతని మహాపరాధం. ఆత్మహత్యకి జంకి అతని ఎముకలు హృదయములో దాక్కుంటాయి. ఉద్రేకములేని మందత్వాన్ని ఈ ప్రపంచం పీడిస్తుంది. తినేస్తుంది... పాలిపోయిన నక్షత్రపు ముక్కల్లాగ అవిగైపోతుంది ఆ జీవితం.

నేనింత మానవద్వేషిని, నా భావాల్ని ప్రపంచము అసహ్యించుకుంటుంది. నన్ను mis anthrope అని వెగటుగా తోస్తుంది. నాకు చూడలేనంత ధనమువుంటే హృదయాన్ని జోలగొట్టి రెండు పెదిమలతో ఉదారంగా ఆశాపలుకులు పలికేవాణ్నే, ప్రపంచము నన్ను కొనియాడేదే: అణువణువులోని ఆనందము వెయ్యి గొంతుకులతో వినిపించేవాణ్నే, మీ ద్వారా


**6-7-45** శుక్రవారంనుండి మద్రాసు స్టార్‌లో బ్రహ్మాండమైన విడుదల!

ప్రపంచ విఖ్యాతులైన పరాక్రమశాలురు రక్షించజాలకపోయిన పరమసాధ్వి విషాదచరిత్ర.
వెండితెరపై కొత్త సౌందర్యాల రాసులు వెదజల్లే

సుశీలారాణి గానమాధుర్యంతో, నాట్య కౌశలంతో

★ ద్రౌపది ★

చిత్రంలో కథానాయికగా ఈ గాథను విశదీకరించడం చూడండి.

న్యూ హంస్‌వారి కన్నులు మిరుమిట్లుగొలిపే మహాభారత కథ.

★ చంద్రమోహన్ ★ డేవిడ్ ★ మజర్ ఖాన్ ★ దీక్షిత్ ★ బద్రీప్రసాద్
మున్నగు ప్రథమ శ్రేణికి చెందిన నట శిఖామణులు నటించిన చిత్రం.

అంతర్జాతీయ విఖ్యాతిగాంచిన రామగోపాల్ కూడా నటించాడు.

బాబురావు పటేల్,
(ప్రొడ్యూసరు, డైరక్టర్)

శ్రీనివాస్ పిక్చర్స్ సర్క్యూట్ వారి విడుదల.

# ప్రయివేటు మాస్టారు!

మహాంకాళి భీమశంకరమూర్తి

★

చికిలి కళ్లలో
చితికిన జీవం
చిక్కిన దేహాన్ని చూసి
చిరిగి పోతోంది లాల్చీ!
సొగసులేని మగతనం
వెంటేసుకు వెళ్ళే బడిపంతులు—
ఒక చేత్తో బెత్తంయిం
కొక చేత్తో పొత్తం
తెగిన జోడులో
పగిలిన వేళ్ళు
రగిలే హృదయంలో
యిగిరే కోపం
శాంతిలేని ఆవ్యక్తి
క, ఖ, గ, ఘ, లు వంద
మందికి నేర్పి తను
మరచిపోయాడు.—
'ప్రయివేటు మాస్టారూ! యిలా
రండీ?' అంటే పరుగెత్తి
పారిపోయాడు—

---

సాటేవాణ్నే చదరంగములో ఆట నెగ్గుతే మా పెదనాన్నగారు ఉపన్యసిస్తారు హాయిగా. మొదటిసారి యింగ్లండుమీద హిట్లరు పడినపుడు చర్చిలు ఆప్టిమిస్టు కబుర్ల నీడల్లో హృదయము కుళ్ళిన దుర్వాసనలేమున్నా, కాని 'నీడలేని' నా మాటల్ని ప్రపంచము డబ్బ అంటుంది. 'మీరు మనసార ఏడ్వనీరు నన్ను' అన్నపుడు కృష్ణ శాస్త్రి యెంత క్రుంగేడో, అనుగో సూర్యుడు రాకపోయినా కొసలేని సాయంత్రము పెద్ద ఆ బోతులాగ మీదకి వస్తూంది. నా ఆఖరు మాటలు ప్రపంచము అంత క్షామంలో కాలిపోయిన బెంగాలు ప్రజల్లా బూడిదయిపోతే ఆ బూడిదలో నా యెముకలు రంభా నాట్యమాడుతాయి. ఈ అబోతుకి ఎంత పెద్ద కోరలో!!!





"తాత్కాలికంగా ఉపశమనము కలిగించే మందులను వాడడం చాలా వెర్రితనం."

అప్పటికప్పుడు వెంటనే గుణమిచ్చుటయేగాక, ఉబ్బస వ్యాధియొక్క మూలకారణములను రూపుమాపి శాశ్వతంగా నయముచేయునది పురోహిత్ వారి శ్వాసహరి మాత్రమే. శ్వాసహరిని వాడుట ప్రారంభించినవెంటనే, దగ్గుపోయి, శ్వాస ధారాళమగుటయేగాక, జీర్ణకోశము, ఊపిరితిత్తులు క్రమేణ బలపడి, ఉబ్బసము పూర్తిగా తగ్గి పోవును.

ఉబ్బసము, ఊపిరి సలుపకుండుట, నడుము నొప్పి, గొంతుకలో నసకలిగించు దగ్గు, మొదలగు గుండె జబ్బులకు శ్వాసహరి (నీలిరంగు ప్యాకెట్టు) ను వాడుడు. మలబద్ధకము, పులితేపులు, వీటచే బాధపడు ఉబ్బస వ్యాధి గ్రస్తులగువారు శ్వాసహరి కాంపౌండు (ఎరుపురంగు ప్యాకెట్టు) ను వాడుడు.

అందరు కెమిస్టులవద్దను, 3, 6, 12 ఔన్సులు సైజులలో, రు 3-6-0, 5-12-0, 10-0-0 లు ధరలుగలిగినవి లభించును.

మద్రాసు స్టాకిస్టులు:
మెస్సర్సు: అప్పా & కో, చైనాబజార్ రోడ్డు
,, శ్రీ క్రిష్ణన్ బ్రదర్స్, తంబుచెట్టివీధి
,, అమృత రత్నాకర ఫార్మసి, గోవిందప్పనాయక్ వీధి

తయారుచేయువారు:
పురోహిత్ ఫార్మసీ,
కొల్హాపూరు




PUROHIT
SHWAS-HARI